



www.siridaily.com

తెలుగు డిజిటల్ న్యూస్

# సిరి

...People Voice


బుధవారం, డిసెంబర్ 25, 2024 | సంపుటి-1 సంచిక-14 పేజీలు - 4


# చెక్కు చెదరని వైభవం

## మెదక్ చర్చిలో శతాబ్ది క్రిస్మస్ వేడుకలు

- విద్యుత్ కాంతులతో జిగేల్ మంటున్న చర్చి
- ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలు
- దేశ, విదేశాల నుంచి భారీగా తరలిరానున్న భక్తులు
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు
- ముఖ్య అతిథిగా హాజరు కానున్న సీఎం రేవంత్‌రెడ్డి





**మెతుకు సీమకు సీఎం వరాల జల్లు కురిపించేనా!**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చికి వంద వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈసారి క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.29 కోట్ల 18 లక్షల రూపాయలు ఈ చర్చి అభివృద్ధి కొరకై మంజూరు చేసింది. శతాబ్ది ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు.. ఇప్పటికే చర్చి నిర్వాహకులు ముఖ్యమంత్రి రాకతో పాటు తరలివచ్చే భక్తుల కొరకై పూర్తి ఏర్పాట్లను చేశారు. కళ్ళు మెరిమెట్లు గొలిపే విద్యుత్ దీపాల అలంకరణతో మహాదేవాలయాన్ని ఎంతో అద్భుతంగా తయారు చేశారు.

మెదక్ ప్రతినిధి,
(సిరి న్యూస్)

వివరాలు 4లో



**సిరి డిజిటల్ దిన పత్రిక పాఠకులు, శ్రేయోభిలాశులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు**



# తొలి ఏడాదిలోనే..

## మెదక్ నియోజకవర్గానికి రూ. 750 కోట్ల నిధులు

- ముఖ్యమంత్రి హోదాలో ఏడుపాయలకు రావడం ఇదే తొలిసారి
- గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజక వర్గాన్నికి తీరని అన్యాయం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

3






# నో డిటెన్షన్ విధానం రద్దు

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 25 (సిరి న్యూస్):** నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విధానం రద్దు కావడంతో.. 5, 8వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో తప్పనిసరిగా పాస్ కావాల్సిందే. లేని పక్షంలో పై తరగతులకు అనుమతించరు. ఇకపై 5, 8 తరగతుల విద్యార్థులను ఫెయిల్ చేసే అవకాశం ఉంది. 5, 8 తరగతుల విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత తప్పని సరి చేసింది. ఫెయిలైన విద్యార్థులకు 2 నెలల వ్యవధిలో మరోసారి పరీక్ష నిర్వహించన ున్నారు. ఫెయిలైన వారు 2 నెలల్లో పాస్ అయితే పై తరగతికి వెళ్లే అవకాశం ఉంటుంది. నో డిటెన్షన్ విధానం విద్యాహక్కు చట్టం ద్వారా అమల్లోకి వచ్చింది. అయితే ఈ నిబంధన కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న 3 వేల స్కూళ్లకు మాత్రమే వర్తించనుంది. ఇందులో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సైనిక్ స్కూల్స్ కూడా ఉన్నాయి. ఇక ఇప్పటికే నో డిటెన్షన్ విధానాన్ని 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు రద్దు చేశాయి. ఈ నిబంధనను అమలు చేయడం అనేది రాష్ట్రాల వ్యక్తిగత నిర్ణయం అని కేంద్రం పేర్కొంది.



# గుంతల ప్రయాణం.. ప్రాణాలతో చెలగాటం!

- ప్రమాదకరంగా మారిన రోడ్లతో ఇబ్బందులు
- పలువురు వాహనదారులకు గాయాలు
- నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీరాజ్ అధికారులు

**ఝరాసంగం, డిసెంబర్ 24(సిరిన్యూస్):** ఝరాసంగం మండలంలోని రోడ్లు అధ్వాన్నంగా మారాయి. రోడ్లపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు హడలిపోతున్నారు.గుంతల పడి ప్రయాణికుల పాలిట మృత్యుకూపాలుగా తయారయ్యాయి. పట్టించుకోవాల్సిన పంచాయతీరాజ్ అధికారులు పట్టించుకోక పోవటంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. ప్రయాణికులు గుంతల రోడ్డుపై ప్రయాణించలేక ఇబ్బందులు పడుతున్నారు.ఝరాసంగం నుండి మేదపల్లి ఈదులపల్లి మీదగా దిగ్వల్, జీర్లపల్లి నుండి చిలేమామిడి ముద్దగా కవెల్లి ఎక్స్ రోడ్ వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసమై ప్రయాణికులకు నరకయాతన చూపిస్తుంది. ఝరాసంగం నుండి బొప్పన్ పల్లి, ప్యారవరం, దేవరంపల్లి, బోరేగావ్, జీర్లపల్లి వరకు రోడ్లు ధ్వంసమైన అదికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్రంగా మండిపడుతున్నారు. రాత్రి వేళలో గుంతలు కనిపించక పలు ప్రమాదాలు జరిగిన సంఘటనలు జరిగాయి. ఈ రోడ్లపై వెళ్లే వాహనాలు సైతం పాడవుతున్నాయి.



## ఇబ్బంది పడుతున్నాం
## కే. నర్సింలు, మేదపల్లి గ్రామం



ఝరాసంగం నుండి దిగ్వల్ ఎక్స్ రోడ్, వరకు రోడ్లు పూర్తిగా ధ్వంసమై పోయి. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసమై పోయి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారాయి.ఈ రోడ్లను వెంటనే పునర్నిర్మానం చెయ్యాలి. అధికారులకు రోడ్లపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. మండల పంచాయతీరాజ్ శాఖ ఏఈ కనిపించడం లేదని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు పూర్తిస్థాయి అధికారి లేక ఇన్చార్జిగా ఉన్న గుమ్మడిదల పిఆర్ ఏఈ శశిధర్ రెడ్డి వారానికి ఒకసారైనా మండలానికి వచ్చిన దాఖలలు లేవు. అధికారి లేకపోవడం ఇబ్బందిగా మారింది పూర్తిస్థాయి పి ఆర్ ఏ ఈ ని నియమించి మండల ప్రజల సమస్యలు తీర్చాలని కోరుతున్నారు. దయచేసి ఉన్నతాధికారులు స్పందించి వెంటనే రోడ్లను పునర్నిర్మానం చేయాలి

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే
## పరిశీలించిన ఎంపీడీవో శాజీలుద్దీన్

**రామాయంపేట, డిసెంబర్ 24(సిరిన్యూస్):** మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మండల ఎంపీడీవో శాజీలుద్దీన్ మంగళవారం రోజు ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఏలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని తెలిపారు.సర్వేలో గ్రామంలో లబ్దిదారుల ఇళ్ల యొద్దకు వెళ్లి పూర్తి వివరాలు అయన అడిగి తెలుసుకొని నమోదు చేశారు.ఈ సర్వేలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఆన్ లైన్ లో పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలని అయన తెలిపారు.అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా సర్వేను గడువులోగా పూర్తిచేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ సర్వేకు మండల ప్రజలు పూర్తిస్థాయిలో అధికారులకు వివరాలు తెలిపి సహకరించాలని అయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ పద్మ,అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో వేధింపులు
## యువకుడిపై పోక్సో కేసు

**శివ్వంపేట, డిసెంబర్ 24(సిరిన్యూస్):** బాలికను ప్రేమ పేరుతో వేధించిన యువకుడిపై శివ్వంపేట పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. మండలంలోని ఓ గ్రామంలో 17 ఏళ్ల బాలికను అదే గ్రామానికి చెందిన 24 ఏళ్ల యువకుడు ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసి పోలీసులు మెదక్ కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు..

# పొంచి ఉన్న ప్రమాదం
## పట్టించుకోని విద్యుత్ అధికారులు



**చౌటకూర్, డిసెంబర్ 24(సిరిన్యూస్):** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని తాడు దాన్ పల్లి ఎస్సీ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్లపై నుండే వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రజలకు ప్రమాదకరంగా మారాయి. ప్రమాదం అని తెలిసినా పట్టించుకునే దిక్కుమొక్కు లేకుండా పోయిందని వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే నాయకులు, అధికారులు వచ్చి సానుభూతి చూపి వెళ్తారు తప్ప ఇలాంటి ప్రమాదకరమైన విద్యుత్ తీగలు వారికి పట్టావా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# పంటల సాగుపై అవగాహన



**పెద్దశంకరంపేట, డిసెంబర్ 24(సిరిన్యూస్):** యాసంగి పంటల సాగుపై రైతులకు రైతునేస్తం- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐఏఎస్.డాక్టర్ బి.గోపి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.ఎం.శంకరయ్యలు అవగాహన కల్పించారు. మంగళవారం మండల పరిధిలోని శివాయిపల్లి రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో యాసంగి సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చలికి పైరు ఎదగకపోవడం, వరినాట్లు, పంట పొలాలలో నిప్పులు పెట్టడం వల్ల కలిగే నష్టాలతో పాటు ఇతర సమస్యలపై వివరించారు. వ్యవసాయ అధికారులు సూచనలు పాటించి రైతులు అధిక దిగుబడులు పొందాలని, సేంద్రీయ ఎరువులను వినియోగించుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఏఓ కృష్ణ, ఏఈఓలు మమత, వినీత్, అఖిల్ హుస్సేన్ తదితరులున్నారు.



# కేతకిలో టూరిజం
## డెవలప్మెంట్ మాజీ చైర్మన్ పూజలు

**ఝరాసంగం, డిసెంబర్ 24 (సిరిన్యూస్):** దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయనికి మంగళవారం తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా (టి.ఎస్.టి.డి. సి)కుటుంబ సమేతంగా దర్శించుకుని రుద్రాభిషేకం,గుండం పూజ, కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేసి పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, కేతకి ఆలయం మాజీ చైర్మన్ వెంకటేశం గుప్తా, ఆలయ రికార్డ్ అసిస్టెంట్లు, రమేష్,వీరన్న, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- ప్రిన్సిపాల్ సంధ్యారాణి

**రామాయంపేట, డిసెంబర్ 24(సిరిన్యూస్)** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల కోసం ఇంగ్లీషు మీడియం 5వ తరగతిలో ప్రవేశం పొందుటకు 4వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం దరఖాస్తులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు రామాయంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి తెలిపారు.ఈ ప్రవేశాలకు ఎస్సీ,ఎస్టీ,బీసీ జనరల్ విద్యార్థులు ఈ నెల 21వ తేదీ నుండి ఫిబ్రవరి 1వ తేది వరకు 100 రూపాయల రుసుము చెల్లించి అర్హత గల విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని,ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# తొలి ఏడాదిలోనే

- మెదక్ నియోజకవర్గానికి రూ.750 కోట్ల నిధులు
- ముఖ్యమంత్రి హోదాలో ఏడుపాయలకు రావడం ఇదే తొలిసారి
- గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజక వర్గాన్నికి తీరని అన్యాయం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్, డిసెంబర్ 24 (సిరిన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే మెదక్ నియజక వర్గానికి 750 కోట్ల రూపాయల నిధులు తీసుకు రావడం జరిగిందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి మెదక్ నియోజక వర్గంలోని ఏడుపాయల దుర్గమ్మ దేవాలయాన్ని దర్శించుకో వడం చరిత్రలో మొదటిసారిని గుర్తుచేశారు. గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నియోజక వర్గానికి తీరని అన్యాయం జరిగిందని విమర్శించారు.

**పాపన్నపేట మండలంకు 35 కోట్లు మంజూరు**

మెదక్ నియోజక వర్గంలోని పాపన్నపేట మండలంకు డివైడర్లు, బటర్ ఫ్లై లైట్స్ తో పాటు ఏడుపాయల్లో రూప్ ఏర్పాటుకు ప్రభుత్వం జి.ఓ. నెం.810 ద్వారా మంగళవారం రూ.35 కోట్లు పంచాయితీ రాజ్ శాఖకు నిధులు విడుదల అయ్యాయని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ తెలిపారు.

# ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

- క్రిస్మస్ కేకులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు, డిసెంబర్ 24(సిరిన్యూస్):** ఏసు క్రీస్తు బోధనలు సదా ఆచరణీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో.. నియోజకవర్గ పరిధిలోని 350 చర్చిలకు సొంత నిధులతో కేకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతికి, ప్రేమకు క్రిస్మస్ పండుగ ప్రతీక అని అన్నారు. దశాబ్ద కాలంగా నియోజకవర్గ పరిధిలోని ప్రతి చర్చికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సొంత నిధులతో నూతన చర్చిల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో క్రిస్టియన్లకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అతిక్ పాల్గొన్నారు.



## వాసవి క్లబ్స్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులుగా పుల్లూరి ప్రకాష్ నియామకం

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 24(సిరి న్యూస్):** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి అంతర్జాతీయ వార్షిక సమావేశం ఇటీవల తమిళనాడులోని మధురై పట్టణంలో అంగరంగవైభవంగా జరిగింది.. ఈ సమావేశంలో 2025 సంవత్సరపు అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుళ్ల రామకృష్ణ, సంగారెడ్డి పట్టణానికి చెందిన , పుల్లూరి ప్రకాష్ ని అంతర్జాతీయ ఉపాధ్యక్షులు(మల్టిపుల్) గా నియమిస్తూ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా శ్రీ పుల్లూరి ప్రకాష్ మాట్లాడుతూ ఈ పదవీతో తన బాధ్యత మరింత పెరిగిందని, సమాజానికి ఇంకా ఎక్కువసేవ సేవచేసే భాగ్యం కలిగిందని.. తన నియమాకానికి సహకరించిన అంతర్జాతీయ నాయకులు గంప శ్రీనివాస్ కి, చందా శ్రీధర్ మరియు వాసవి క్లబ్ సంగారెడ్డి సభ్యులకు ధాన్యవాదములు తెలియజేసారు.

# మెదక్ పట్టణ అభివృద్ధి కోసం రూ.100 కోట్లు ఇవ్వాలి

- సీఎం పర్యటనలో ప్రకటించాలి
- బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్

**మామిళ్ళ ఆంజనేయులు**



**మెదక్, డిసెంబర్ 25(సిరిన్యూస్)::** ఈనెల 25న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వందేళ్ళ మెదక్ చర్చి సంబరాలకు విచ్చేస్తున్న సందర్భంగా మెదక్ పట్టణ అభివృద్ధి కోసం రూ.100 కోట్ల నిధులు ఇవ్వాలని మెదక్ పట్టణ బీఆర్ఎస్ కన్వీనర్ ఐదవ వార్డ్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సందర్భంగా మెదక్ పట్టణానికి ఇచ్చిన స్పెషల్ డెవలప్మెంట్ 50 కోట్ల రూపాయలు, టియుఎఫ్ఐడిసి గౌరెటులో మరో 20 కోట్ల రూపాయలు ఇచ్చినందున ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడంతో, ప్రభుత్వం నిధులను రద్దు చేయడం జరిగిందని ఆరోపించారు. మెదక్ పట్టణానికి విచ్చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి మెదక్ పట్టణ అభివృద్ధి పైన, మెదక్ ప్రజల పైన ప్రత్యేక శ్రద్ధ చూపించి 100 కోట్ల రూపాయలు పట్టణ అభివృద్ధికి ఇవ్వాలని కోరారు. మెదక్ పట్టణ ప్రజలు చిరకాల కోరిక అయిన ఔటర్ రింగ్ రోడ్డు కోసం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఇవ్వాలని కోరారు.



## సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

**భానూర్ పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ రూపేష్**

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 24(సిరి న్యూస్):** వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి జిల్లా బిడియల్ భానూర్ పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తనిఖీ చేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం సిబ్బంది టర్న్ అవుట్, పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రత, చెక్ చేయడం జరిగింది. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను, స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను చెక్ చేస్తూ.. ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేయా లని, యు.ఐ కేసులు పరిమిత లిమిట్ నందు ఉండేలా చూడాలన్నారు. బిడియల్ హైదరాబాద్ పరివాహక ప్రాంతం కావడం వలన భూసంబంధిత తగాదాలు అధికంగా ఉంటాయని సివిల్ కేసులల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో అల్ప్రాజోలం తయారి, నిషేదిత గంజాయి, గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్, పి.డి.యస్ రైస్ అక్రమ రవాణాకు తావు లేకుండా చూడాలన్నారు.

## నేడు కేవీకేకు ఉపరాష్ట్రపతి, గవర్నర్ రాక

**సర్వం సిద్ధం చేసిన జిల్లా యంత్రాంగం**

**కౌడిపల్లి, డిసెంబర్ 24 (సిరిన్యూస్):** కౌడిపల్లి మండల పరిధి తునికి శివారులో గల కృషి విజ్ఞాన కేంద్రం (కెవీకే)కు ఉప రాష్ట్రపతి జగదీప్ దన్కడ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం హాజరుకానున్నారు.ఉమ్మడి మెదక్ జిల్లాలో సేంద్రియ సాగు, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న 500 మంది రైతులు అదనంగా మరో మూడు వందల మంది రైతులు ఈ సమావేశంలో పాల్గొనున్నారు ఉపరాష్ట్రపతి, గవర్నర్ రైతులు సేంద్రియ పద్ధతులు చేసిన ఉత్పత్తుల స్టాల్లను పరిశీలించనున్నారు. అనంతరం సమావేశంలో రైతులతో సేంద్రీయ సాగు, ప్రకృతి సాగుపై రైతులతో చర్చించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరుకానున్నారు. ఉప రాష్ట్రపతి ,గవర్నర్ రాకను పురస్కరించుకొని కలెక్టర్ రాహుల రాజ్ జిల్లా యంత్రాంగంతో సర్వం సిద్ధం చేశారు కేంద్రం రాష్ట్ర బలగాలతో గట్టి బందోబస్తు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.



చేగుంట పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీ వర్గనికి చెందిన మహమ్మద్ మౌలానా మనుమరాలు షేక్ సన వివాహానికి చేగుంట మాజీ ఎంపిపీ మాసుల శ్రీనివాస్ 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి,వేణు,రవి,కృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. -చేగుంట, (సిరిన్యూస్)



# సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రామాయంపేట, డిసెంబర్ 24(సిరిన్యూస్):** మెదక్ లో క్రిస్టమస్ పండగ చర్చి శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కేథడ్రల్ సిఎస్ఐ చర్చిని రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు పిలుపునిచ్చారు.ఆయన మంగళవారం రోజు రామాయంపేటలో తన స్వగృహంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ కెథడ్రల్ చర్చి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొంటారని ఆయన తెలిపారు.అలాగే రామాయంపేటకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి రామాయంపేట అభివృద్ధికి వినతులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చిని సందర్శించిన అనంతరం ఏడుపాయల శ్రీ వనదుర్గమాత ను దర్శించుకుంటారని ఆయన తెలిపారు.అలాగే అమ్మవారి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు ప్రకటించే అవకాశం ఉందన్నారు.మెదక్ చర్చిని ఏడుపాయల అమ్మవారిని తొలి సారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించడం శుభ సూచకమన్నారు.ఈ పర్యటనను మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెక్కు చెదరని వైభవం

## మెదక్ చర్చిలో శతాబ్ది క్రిస్మస్ వేడుకలు

- విద్యుత్ కాంతులతో జిగేల్ మంటున్న చర్చి
- ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలు
- దేశ, విదేశాల నుంచి భారీగా తరలిరానున్న భక్తులు
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు
- ముఖ్య అతిథిగా హాజరు కానున్న సీఎం రేవంత్ రెడ్డి
- మెతుకుసీమకు సీఎం వరాల జల్లు కురిపించేనా..?



**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 25 (సిరిన్యూస్)** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చికి వంద వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈసారి క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.29 కోట్ల 18 లక్షల రూపాయలు ఈ చర్చి అభివృద్ధి కొరకై మంజూరు చేసింది. ఈ నిధులతో పర్యాటకుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఈ అద్భుతమైన చర్చి కట్టడాన్ని 1914 లో చార్లెస్ వాకర్ అనే ఆంగ్లేయుడు నిర్మించాడు. దీని నిర్మాణానికి పది సంవత్సరాలు ప ట్టింది. అప్పట్లో ఈ ప్రాంతంలోని కఠోర కరువు ఉన్నం దువల్ల పనికి ఆహార పథకం కింద ఈ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ చర్చి నిర్మాణ సమయంలో దాదాపు 5 వేల మంది కూలీలు పనిచేసి 1924 డిసెంబర్ 25న పూర్తి చేశారు. ఈ చర్చి యొక్క ఎత్తు 175 అడుగులు, వెడల్పు 100 అడుగులు, పొడవు 200 అడుగులతో సువిశాలంగా నిర్మించబడింది. దీని నిర్మాణానికి కేవలం రాయితో పాటు డంగు సున్నాన్ని మాత్రమే వాడారు. చర్చి లోపల ఇటలీ నుండి తెప్పించిన ప్రత్యేక రంగురంగుల గాజు పెంకులతో ఏసుప్రభు జీవన వృత్తాంతాన్ని తెలియజేసే విధంగా అమర్చారు. ఇది కేవలం సూర్య కాంతికి మాత్రమే కనబడుడడం అత్యంత ప్రాధాన్యత.

### శతాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి

ఈ మహా దేవాలయం నిర్మింపబడి వంద సంవత్సరాలు గడవడంతో ఈ శతాబ్ది ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు ఇప్పటికే చర్చి నిర్వాహకులు ముఖ్యమంత్రి రాకతో పాటు తరలివచ్చే భక్తుల కొరకై పూర్తి ఏర్పాట్లను చేశారు. కళ్ళు మెరిమెట్లు గోలిపే విద్యుత్ దీపాల అలంకరణతో మహా దేవాలయాన్ని ఎంతో అద్భుతంగా తయారు చేశారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం నాలుగు గంటలకు రైట్ రెవరెండ్ ఇన్చార్జిబిషన్ రూబెన్ మార్క్, ప్రెస్బిరేటరీ ఇంచార్జ్ శాంతయ్యల ఆధ్వర్యంలో ఆరాధన మొదలవుతుంది. ఈ సందర్భంగా చర్చిలోని క్రీస్తు పుట్టిన పశువుల పాకను ఏర్పాటు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఉదయం నుండే క్రైస్తవులు ఈ మహాదేవాలయానికి భారీగా చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారు. అనంతరం క్రైస్తవ మత పెద్దల సందేశాలతో పాటు బిషప్ మహా ప్రసంగం, భజనలు, భక్తి గీతాలు కొనసాగుతాయి. మహాదేవాలయంలో పండుగను పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే క్రైస్తవ భక్తులు భక్తి పారవశ్యముతో పొంగిపోతారు.


### మెతుకుసీమకు సీఎం వరాల జల్లు కురిపించేనా?

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సారి సీఎం హోదాలో రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాలో పర్యటించనున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో అణచివేతకు, వెనుకబాటుకు గురైన జిల్లాలో అనేక సమస్యలు ప్రజలను వేదిస్తున్నాయి. బుధవారం మెదక్ జిల్లా పర్యటనకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మెతుకు సీమకు వరాల జల్లు కురిపించేనా అనే ఆశగా ప్రజలు ఎదురు చూస్తున్నారు. మెదక్ చర్చి, ఏడుపాయలను సందర్శించిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డుకు ఎక్కారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మెదక్ చర్చిని, ఏడుపాయల దేవస్థానాన్ని సీఎం హోదాలో ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి సందర్శించిన దాఖలాలు లేవు. ఆ స్థానాన్ని సీఎం రేవంత్ రెడ్డి కైవసం చేసుకున్నారు. మెదక్ ప్రాంత అభివృద్ధికి వరాల జల్లు కురిపించి భారీ నిధులు కేటాయిస్తారా లేదా అనే ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నారు.



### మెతుకు సీమగా మారిందిలా

అప్పట్లో చర్చి నిర్మాణ పనికి ఎక్కడెక్కడినుండో కూలీలు వచ్చి ఉపాధి కల్పించుకొని ఇక్కడ పని చేసి తమ కడుపు నింపుకొనేవారు. అప్పటినుండి మెదక్ గా పేరొందిన ఈ ప్రాంతం మెతుకు సీమగా విరాజిల్లింది. అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం జరిగే క్రిస్మస్ వేడుకలకు దేశ విదేశాల నుంచి ఎందరో క్రైస్తవ భక్తులు ఈ మహా దేవాలయానికి విచ్చేసి క్రిస్మస్ రోజున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తుంటారు. అంతేకాకుండా ఈ అద్భుత కట్టడాన్ని వీక్షించేందుకు ప్రతిరోజు ఎంతోమంది పర్యాటకులు కూడా ఈ చర్చిని సందర్శించి ప్రత్యేక అనుభూతిని పొందుతారు. ఈ చర్చి **1947**లో సిఎస్ఐ (చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా) ఏర్పడింది. అప్పటినుండి దీనికి మత గురువుగా బిషప్ ను నియమించడం జరిగింది. అప్పటి నుండి ఇది డయాసిస్ గా ఆవిర్భవించింది. ఈ డయాసిస్ పరిధిలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలు వస్తాయి. ఈ జిల్లాలలో సీఎస్ఐ ఆధ్వర్యంలో ఏ కార్యక్ర మాలు జరిగినా మెదక్ డయాసిస్ అనుమతి తప్పనిసరి.



### శాంతి, కరుణచూపిన క్రీస్తు మార్గం ఆచరణీయం

#### క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



**మెదక్, డిసెంబర్ 24(సిరిన్యూస్):** ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి గారు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిష్టియన్లందరూ ఈ పండుగను సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. క్రిస్మస్ పండుగ త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. మానవత్వాన్ని చాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయని తెలిపారు. శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం, అన్ని వర్గాల ప్రజలకు ఆచరణీయమని ఎమ్మెల్సీ కొనియాడారు. ఆకలి తీర్చేందుకు నిర్మించిన మెదక్ చర్చి మెదక్ ప్రాంతానికే తలమానికమైందని ఎమ్మెల్సీ గుర్తు చేశారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.